94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

**ముస్లింలారా ఏకంకండి**
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి
వెబ్‌సైట్‌లో పొందుపరచి అందరికీ అందుబాటులో ఉంచుదాం.
76809 94755
wakfsoldiers@gmail.com
wakfproperties.blogspot.com
హుస్సేన్ ఖాన్, అమరావతి

# రాజధాని వార్తలు

Voice of Voiceless

PLCB డెవలపర్స్
రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కోసం సంప్రదించండి
76809 94755, 9676844442

అమరావతి సంపుటి : 3 సంచిక 20, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 5- ఆదివారం 11, ఫిబ్రవరి, 2018

## విశ్వశాంతి కోసం విజయవాడలో బౌద్ధ ప్రార్థనలు



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విశ్వశాంతి కోసం విజయవాడలో బౌద్ధ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వరాజ్ మైదానం నుంచి లబ్బీపేట సర్కిల్ వరకు శాంతి యాత్ర నిర్వహించారు. ఈ యాత్రను కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం రావాల్సిన దలైలామా అనారోగ్య కారణంగా పర్యటన రద్దు చేసుకున్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. అమరావతి విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పాలనే నినాదంతో ఇవాళ ప్రపంచ శాంతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. శాంతి అనేది ముఖ్యమైన అస్త్రమని, అదొక బ్రహ్మాస్త్రమని, మహాత్ముల పాలిట దివ్యాస్త్రమని ఆయన అభివర్ణించారు. శాంతి యాత్రలో సుమారు వెయ్యిమందికి పైగా మలేషియా, థాయ్‌లాండ్, శ్రీలంక, చైనా, టిబెట్ అలాగే భారత్ నుంచి బౌద్ధ భిక్షువులు తరలి వచ్చినట్లు లక్ష్మీకాంతం చెప్పారు. 'బుద్ధం శరణం గచ్ఛామీ, ధర్మం శరణం గచ్ఛామీ సంఘం శరణం గచ్ఛామీ' బౌద్ధమతం, బుద్ధుడు, ధర్మం కలకాలం నిలవాలనేది ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.

**జీతాల పెంపు సరే రాజ్యాంగ రక్షణేది?** 4లో



# యువ భారత్ జయభేరి!

కుర్రాళ్లు కుమ్మేశారు. అంచనాలకు అనుగుణంగా రాణించి నాలుగోసారి విశ్వవిజేతలుగా నిలిచారు. అండర్-19 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాను చిత్తు చేశారు. మరో ఎనిమిది వికెట్లు మిగిలి ఉండగానే విజయం చేజిక్కించుకున్నారు. ఓపెనర్ మన్‌జోత్ కైరా (101) అజేయ శతకంతో భారత్ సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. దేశాయ్ (47 నాటౌట్) సహకారమందించాడు. దీంతో ఆస్ట్రేలియా నిర్దేశించిన 217 పరుగుల లక్ష్యాన్ని 38.5 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి భారత్ ఛేదించింది.

అంతకుముందు బౌలర్లు సమష్టిగా రాణించిన విషయం తెలిసిందే. పోరెల్, శివ సింగ్, నాగర్ కోటి, రాయ్ రెండేసి వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియాను 217 పరుగుల లక్ష్యానికే పరిమితం చేసిన విషయం తెలిసిందే. ఆసీస్ బ్యాట్సమెన్లలో మెర్లో (76) మాత్రమే రాణించాడు. కాగా, ఈ విజయంతో భారత్ ఖాతాలో నాలుగో సారి ప్రపంచకప్ చేరింది. దీంతో అత్యధిక ప్రపంచకప్‌లు నెగ్గిన జట్టుగా భారత్ అవతరించింది. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ అన్ని రంగాల్లోనూ పై చేయి సాధించింది. బౌలింగ్‌లోనూ, బ్యాటింగ్‌లోనూ ఆధిపత్యం కనబర్చింది.

## మోహన్‌లాల్, పీటీ ఉషకు గౌరవ డాక్టరేట్లు



పరుగుల రాణి పిటి ఉషకు, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్‌కు కాలికట్ యూనివర్సిటీ గౌరవ డిగ్రీలు (డి లిట్ ) ప్రకటించింది. కేరళ గవర్నర్, కాలికట్ యూనివర్సిటీ ఛాన్సలర్ పి సదాశివమ్ ఈ విషయాన్ని ప్రకటించారు. 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో మోహన్‌లాల్ ఎన్నో మరపురాని చిత్రాల్లో నటించాడు. ఇప్పటికీ తన సత్తాచాటుతూ అనేక హిట్ చిత్రాలలో నటిస్తున్నాడు. మళయాళ చిత్రాలకే పరిమితం కాకుండా ఇతర భాషల్లో కూడా మంచి క్యారెక్టర్లు పోషిస్తున్నాడు. తెలుగులో జనతా గ్యారెజ్ సినిమాలోను, చంద్రశేఖర్ ఏలేటి దర్శకత్వంలో రూపొందిన "మనమంతా" చిత్రంలో అద్భుతమైన నటనను మోహన్‌లాల్ ప్రదర్శించాడు. అదే విధంగా తెలుగులోకి అనువాద చిత్రంగా వచ్చిన మన్నెంపులి కూడా మంచి ప్రజాదరణ పొందింది. ఇలా తన కెరీర్‌ను విజయవంతంగా తీర్చిదిద్దుకున్న మోహన్‌లాల్‌కి కాలికట్ యూనివర్సిటీ గౌరవ డిగ్రీని ప్రదానం చేయనుంది. 53 ఏళ్ల పిటి ఉషను కూడా కాలికట్ విశ్వవిద్యాలయం సత్కరించనుంది. ప్రస్తుతం రైల్వే ఉద్యోగిగా ఉన్న తను అథ్లెటిక్స్ స్కూల్‌ను కూడా నడుపుతోంది. భవిష్యత్ తరాలకు మంచి అథ్లెట్లను అందించే ఉద్దేశ్యంతో ఆమె అలుపెరుగని ప్రయత్నాన్ని కొనసాగిస్తోంది. 16 ఏళ్ల వయసులోనే భారతదేశం తరపున మాస్కో ఒలింపిక్స్‌లో పాల్గొని ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 1984లో జరిగిన లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లోను, 1988లో సియోల్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ తరపున పాల్గొని పలువురి ప్రశంసలు అందుకుంది. జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులను గెలుచుకుంది. సన్మానాలను అందుకుంది. వారికి గౌరవ డాక్టరేట్లు అందచేయడం ముదావహం.

## అధికార దాహార్తుల చేతిలో బందీగా వర్జీనియా శ్రీవేంకటేశ్వర లోటస్ ఆలయం



**ఫెయిర్‌ఫ్యాక్స్, వర్జీనియా:** అమెరికాలోని పలు నగరాల్లో హిందూ దేవాలయాలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. ఈ ఆలయాలు అన్నీ లాభాపేక్ష లేని ధార్మిక సంస్థలు. తమ కష్టార్జితాన్ని భక్తులు ఎంతో శ్రద్ధగా దైవాలకు సమర్పించి ఆలయ నిర్వహణకు తోడ్పడుతున్నారు. ఈ ఆలయాల నిర్వహణా బాధ్యతలు పర్యవేక్షించే కార్యవర్గ సభ్యుల చిత్తశుద్ధిని భక్తులు విశ్వసిస్తారు. కానీ కొన్ని ఆలయాల్లో సంస్థ రాజ్యాంగం పట్ల కార్యవర్గ సభ్యులు తమ నిజాయితీని నిలబెట్టుకోలేకపోతున్నారు. వర్జీనియా రాష్ట్రంలోని ఫెయిర్‌ఫ్యాక్స్ నగరంలో గల శ్రీ వేంకటేశ్వర లోటస్ ఆలయ మొదటి విడత నిర్మాణ పనులు ఏడాదిన్నర క్రితం పూర్తి చేశారు. చినజీయర్ స్వామిజీ ఆలోచనా పుత్రికే ఈ ఆలయం. ఆహారం రవి, ఆయన సతీమణి ఆహారం వాసంతి ఆలయాన్ని నడిపిస్తున్న తీరు నచ్చని స్వామిజీ సంస్థ ఈ ఆలయ వ్యవహారాల నుండి తప్పుకుంది. ఇది జరిగిన అనంతరం ఆహారం దంపతులు ఇరువురుపై సరైన పర్యవేక్షణ కొరవడింది. ఆలయాన్ని తమ సొంత ఆస్తిగా భావిస్తూ, జవాబుదారీతనానికి నీళ్లు వదిలారు. వెంకన్న భక్తుల అందరి విరాళాలతో రూపొందించిన మొదటి విడత నిర్మాణాలు కలిగిన ఈ ఆలయాన్ని "ఆహారం ఆలయం"గా గుర్తించాలని వీరిరువురూ కృషి చేశారు. గత రెండేళ్లుగా ట్రస్టు బోర్డు సభ్యుల్లో కొందరు ఆలయ రాజ్యాంగాన్ని ఖచ్చితంగా పాటించాలని, నిధుల ప్రవాహానికి సరైన ఆడిటింగ్ నిర్వహించాలని ఆహారం దంపతులకు విన్నవిస్తూ వచ్చారు. భార్యాభర్తలు ఇద్దరూ ట్రస్టీలుగా ఉండటం సబబు కాదని తెలిపినా కొత్త సభ్యులకు అవకాశం ఇవ్వకుండా ఆహారం

- మిగతా 2 లో



# రాజధానిలో వడ్డీ దందా

• చిరువ్యాపారులు, రైతులే టార్గెట్ • రూ.3నుంచి రూ.10 వడ్డీ వసూలు • అనుమతి లేని ఫైనాన్స్‌లే అధికం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో వడ్డీ వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. సామాన్య ప్రజలు, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ వారిని దోచుకుంటున్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని రోజంతా కష్టపడుతున్న శ్రమజీవులకు అప్పులు ఇచ్చి అధిక వడ్డీ గుంజుతున్నారు. రైతులు తమ పిల్లల ఫీజులకోసం, ఈ ఏడాది పంటలు సరిగా లేక కుటుంబ అవసరాల నిమిత్తం ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. తోపుడు బండ్లు, టీ హోటళ్లు, పాన్‌షాపు, ఆటోరిక్షాలు, చిన్నచిన్న మెకానిక్ సెంటర్లను టార్గెట్‌గా చేసుకుని ఫైనాన్స్ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. సకాలంలో బ్యాంకుల నుంచి పంట రుణాలు అందడం లేదు. రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో కొందరు, జమ అయినా బ్యాంకు నుంచి నగదు అందక కొందరు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారు విధి లేక వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. రాష్ట్రంలో చిన్నవి.. పెద్దవి కలిపి అనుమతులు, పొందనివి వందలాది ఫైనాన్స్‌లు ఉన్నాయి. వీరంతా రూ.100కు రూ.3 నుంచి రూ.10 వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితుల ద్వారా తెలుస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో తమ వద్దకు వచ్చిన రైతులకు చెందిన భూముల పత్రాలను తాకట్టు పెట్టుకుంటున్నారు. ఖాళీ బాండ్ పేపర్ల మీద రైతులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంతకాలు చేయించుకుని అప్పులు ఇస్తున్నారు. అనుమతి లేని ఆఫీసులను ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రైతులకు ఇచ్చే అప్పుల్లో ముందుగానే వడ్డీలను పట్టుకుని మిగతా డబ్బులు చెల్లిస్తున్నారు. రైతులు పంటలు పండగానే మొత్తం డబ్బులను ఒకేసారి కట్టాల్సి ఉంటుంది. ఏ మాత్రం ఆలస్యమైనా ఇచ్చిన డబ్బులకు మళ్లీ వడ్డీ వసూలు చేస్తున్నారు. అలాగే చిరు వ్యాపారులకు ఇచ్చే డబ్బుల్లోనూ ముందుగానే వడ్డీ తీసుకుని డబ్బులు చెల్లిస్తున్నారు. రోజువారీగా డబ్బులు వసూలు చేస్తుంటారు. దీంతో అప్పులు తీసుకున్న వారి నుంచి 20 శాతం ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మధ్యతరగతి ప్రజలు కూడా తమ పిల్లల చదువుల కోసం వేలాది రూపాయలు చెల్లించలేక వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్తున్నారు. వడ్డీ ఎక్కువైనా సరే అంటూ పిల్లల భవిష్యత్ కోసం అప్పులు తెచ్చుకుంటున్నారు. వడ్డీ భారాన్ని మోయలేక, తిరిగి చెల్లించలేక నానా యాతన పడుతున్నారు. ఈ ఫైనాన్స్‌లలో చాలావరకు ప్రభుత్వ ఉద్యోగులున్నట్లు సమాచారం. పలు చోట్ల అడ్డాలుగా ఏర్పాటు చేసుకుని అప్పులు ఇస్తున్నారు. ప్రతీరోజు కోట్లలో వ్యాపారం సాగుతోంది. ఇంతా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

ప్రభుత్వం ఇటీవలే మని లాండరింగ్ బిల్‌నుకూడా ప్రవేశపెట్టినప్పటికీ అమలులో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా లైసెన్సు లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా అధిక వడ్డీలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఫైనాన్స్ నిర్వహించేందుకు నిబంధనల ప్రకారం తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణమే వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని పోలీస్ శాఖలో చెబుతున్నారు.

# ఘనంగా జేకేసీ కళాశాల స్వర్ణోత్సవాలు



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి (జేకేసీ) కళాశాల స్వర్ణోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, విశిష్ట అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హాజరవ్వగా, రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ధరల పర్యవేక్షణ వినియోగదారుల వ్యవహారాలు ఆహార, పౌరశాఖా మంత్రి పత్తిపాటి పుల్లారావు, సాంఘిక గిరిజన సంక్షేమ శాఖామంత్రి నక్కా ఆనందబాబు, మానవ వనరుల అభివృద్ధి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆరోగ్య, వైద్య శాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు, నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు, గుంటూరుఎంపీ గల్లా జయదేవ్, బాపట్ల ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి, పశ్చిమ గుంటూరు ఎమ్మెల్యే జీవీఆంజనేయులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన వార్షిక వేడుకకు ముఖ్యఅతిథిగా ఏపీ డీజీపీ ఎం. మాలకొండయ్య (పూర్వ విద్యార్థి), గౌరవ అతిథులుగా పద్మశ్రీ డాక్టర్. ఏ గోపాల కృష్ణ గోఖలే, ఏపీఎస్‌సీహెచ్ ఈ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పి. నరసింహారావు హాజరయ్యారు. జేకేసీ పశ్చిమ బ్లాక్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను రంజింప చేశాయి.

జె.మనోజ్ కుమార్ సెల్ : 9640811333
సాయి గణేష్ ట్రేడర్స్
Zuari Cement ashirvad UltraTech asianpaints SAI GANESH TRADERS
అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com

# రాజధాని వార్తలు

కలం

## బీజేపీ లక్ష్యం నెరవేరింది

**రా**జకీయ నిరుద్యోగులను రెచ్చగొడుతూ 15 ఏళ్ల కిందట చిన్న రాష్ట్రాలకు మేము అనుకూలం అంటూ బీజేపీ విభజన వాదాన్ని ప్రోత్సహించి రాష్ట్రాలు పూర్తిగా కేంద్రంపై ఆధారపడేటట్లు చేసి తన లక్ష్యాన్ని నెరవేర్చుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ఏ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఇంతగా నిర్లక్ష్యం చేసిన దాఖలాలు లేవన్నది సుస్పష్టం. గ్లోబలైజేషన్‌తో ప్రపంచమే కుగ్రామంగా మారిన రోజుల్లో వారి స్వార్థం కోసం రాష్ట్రాలను చీలికలు పీలికలు చేసి ప్రజలను నానా అగచాట్లకు గురిచేస్తోంది. ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టిన రాజకీయ నిరుద్యోగులు ప్రస్తుతం అత్యున్నత పదవులు చేపట్టడమే కాకుండా వారి కుటుంబాల్లో కూడా నిరుద్యోగం లేకుండా చేసుకున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆడిన చదరంగంలో పావులుగా ఉపయోగించుకొని, విసిరివేయబడి, తీవ్రంగా నష్టపోయినవారు ఖచ్చితంగా ప్రజలే. తెలుగు ప్రజలను గత ప్రభుత్వాలు ఏపీ బడ్జెట్‌లో ఇంతదారుణంగా మోసం చేసిన పరిస్థితి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి 25 సార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని,కేంద్ర మంత్రులను కలిసి అనేక విజ్ఞాపనలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని మొసలి కన్నీరు కార్చి, తమ ప్రభుత్వం వస్తే తప్పకుండా మేలు చేస్తామని ఏడుకొండలవాడి సాక్షిగా ప్రకటించిన ప్రధాని మోడీ, ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తమ పబ్బం గడుపుకొని ముఖం చాటేశారు. రాష్ట్రపతులు, గవర్నర్లు, ఎంపీల జీతాలు మాత్రం దండిగా పెంచుకుని వేతన జీవుల శ్రమలను మాత్రం పట్టించుకోవడం లేదు. వాణిజ్య పన్నుల పంపిణీకి సంబంధించిన విభజన చట్టంలోని సెక్షన్ 50,51,56 సవరించాల్సి ఉంది. కాకినాడలో రూ.33కోట్లతో పెట్రోకాంప్లెక్స్, షెడ్యూలు 13లో పేర్కొన్న సంస్థలు, ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు, కడపలో ఉక్కుకర్మాగారం, దుగరాజుపట్నంలో ఓడరేవు, అంశాలు తేలకుండానే ఉన్నాయి. వీటన్నింటినీ పట్టించుకోకుండా కేంద్రం బడ్జెట్ రూపొందించడం దారుణం. పోలవరం, అమరావతి నిర్మాణం, రైల్వే జోన్, ద్రవ్యలోటు భర్తీచేసేందుకు సాయం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, రాయల సీమకు నిధులు, ప్రత్యేక ప్యాకేజీ ఊసేలేదు.

తెలంగాణాలోనూ అదేపరిస్థితి .. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు కూడా మొండి చేయి చూపారు. బయ్యారం ఉక్కు కర్మాగారం కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిమ్స్ హామీలు మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ, నిధుల కెటాయింపులపై బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు. ఒక వైపు నోట్లరద్దు, జీఎస్టీ నుంచి తేరుకోలేక సతమతమవుతుండగా, మరో పక్క నిధులు విదల్చకుండా కేంద్రం తెలుగు రాష్ట్రాలపై పుండుమీద కారం చల్లినట్లుగా వ్యవహరిస్తోంది. నిజానికి అందరికీ మంచి బడ్జెట్ అంటూ చెప్పడమే కాని ఉద్యోగులకు, రైతులకు, కార్మికులకు, విద్యా, వైద్యానికి, ఉద్యోగ కల్పనకు కేంద్ర తీసుకున్న చర్యలు ఎంతమాత్రమూ లేవు. దావోస్‌లో ప్రపంచీకరణకు కట్టుబడ ఉన్నామని చెబుతూ మేక్ ఇన్ ఇండియా అంటూ గొప్పలు చెప్పిన ప్రధాని దిగుమతులపై సుంకం పెంచడంతో ఆయన ప్రియ పథకం 'మేక్ ఇన్ ఇండియా' మూల పడినట్లే నని చెప్పక తప్పదు. ఈజ్ ఆఫ్ లివింగ్, రైతు ప్రాధాన్యం అన్నారు కాని అమలులో మాత్రం దారుణ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని మాజీ ఆర్థిక మంత్రులు మన్మోహన్ సింగ్, చిదంబరంలు హెచ్చరిస్తున్నారు కూడా. దేశంలో ఇప్పటికీ 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతుండగా,రైతులకు నేరుగా ఎటువంటి ఊరట నివ్వకుండా ఫుడ్ ప్రాసెస్‌లకు రూ.1400 కోట్లను కేటాయించడం ఆహార శుద్ధి, వాణిజ్య శాఖలతో కలిసి వ్యవసాయ ఉత్పత్తులకు కస్టర్లు ఏర్పాటు చేస్తాననడం కార్పొరేట్లకు కొమ్ముకాయడమే. రైతులకు మేలు చేయాలనుకుంటే నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీ ఎరువులు, పురుగుమందులు, సకాలంలో రుణవసతి సాంకేతిక తోడ్పాటు, పంటలబీమా, గిట్టుబాటు ధరలు అందించి ఉండేది. జాతీయ ఆరోగ్య పథకం పేరుతో ఏడాదికి రూ.330 బీమాతో రూ. 5లక్షల వైద్యఖర్చులు అందిస్తామనడం కార్పొరేట్ ఆసుపత్రుల కోసమే అని చెప్పనక్కర్లేదు. ఉద్యోగులకు ఈపీఎఫ్ ఖాతాలో ప్రభుత్వం 12 శాతం జమ చేస్తుందని మంత్రి వెల్లడించినా.. ఉద్యోగులు కోరుకుంటున్న సీపీఎఫ్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండుపై కేంద్రం స్పందించక పోవడాన్ని గుర్తెరగాలి. ఏడాదికి కోటి ఉద్యోగాలు పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇంతవరకు ఆ చర్యలు తీసుకోలేదు సరికదా ఏడాదికి 0.4 శాతం ఉద్యోగాలను కోల్పోతుంది.

ఏది ఏమైనా అమరావతి నిర్మాణ శంకుస్థాపనకు వస్తూ చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చినప్పుడే ప్రశ్నించకుండా మెతక వైఖరి ప్రదర్శించడం, ప్రత్యేక హోదాపై మాటతప్పిన మోడీ, వెంకయ్యనాయుడును రాష్ట్రంలో నిలదీసినట్లయితే ఈ పరిస్థితి వచ్చి ఉండేదికాదు.. అలా అని ఎప్పుడూ ఇలాగే ప్రవర్తిస్తుందని కూడా అనుకోవడానికి లేదు. ఎందుకంటే ఎన్నికల ముందు వరాల మూటతో ముందుకు వచ్చి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుంది.. తస్మాత్ జాగ్రత్త...

**నేను చెప్పేది మంచిగ విను పెట్రోలు పెంచావ్, డీజిల్ పెంచావ్, పొప్పులు పెంచావ్, ట్యాక్సులు పెంచావ్ నల్ల ధనం వంక పెట్టి వాళ్ల దగ్గర వున్నవన్నీ లాక్కున్నావ్, నువ్వు నేను అంటే సింగిల్. వాళ్లెలా బ్రతికేది వాళ్లకి తిక్కరేగిందంటే నీ వన్నీ రద్దుచేసి నా దగ్గరికి పంపుతారు. ఈ వయసులో నీకు వండి పెట్టాలంటే నా వల్లకాదు. నీ ఇష్టం**



## విద్యార్థి వ్యతిరేక బడ్జెట్: ఏఐఎస్ఎఫ్

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థికమంత్రి పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర నూతన బడ్జెట్ విద్యార్థి వ్యతిరేకమైనదని ఏఐఎస్ఎఫ్ జాతీయసమితి తీవ్రంగా ఖండించింది ఈ బడ్జెట్ పూర్తిగా విద్యారంగ, విద్యార్థుల వ్యతిరేకమైనదని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రి విడుదల చేసిన ప్రకటన విమర్శించింది సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను పరిష్కరించడంలో ఇది పూర్తిగా విఫలమైంది జీడీపీ లో 6శాతం విద్యారంగానికి కేటాయించడంలోవైఫల్యంచెందింది బ్రిక్స్ దేశాలు లేదా ఇతర దేశాలలో విద్యారంగానికి చేసే కేటాయింపులను పరిశీలిస్తే మనం ఎంత వెనుక బడి ఉన్నామో తెలుస్తుంది. బ్రెజిల్ జీడీపీ 5.99శాతం,దక్షిణ ఆఫ్రికా 6శాతం నిధులను చాలా సంవత్సరాలుగా కేటాయిస్తున్నాయి. భారతదేశం కేవలం 4శాతం మాత్రమే కేటాయిస్తూ వెనుక బడి ఉంది కనీసం 6శాతం కేటాయించాలి విద్యార్థులకు ఈకేటాయింపులు ఎంత మాత్రం నమ్మతంకాదు.విద్యార్థులకు ప్రయోజనంలేని ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని ఏఐఎస్ఎఫ్ స్పష్టం చేసింది.

# రైతు ఆత్మహత్యలకు కారణాలెన్నో..

**గుంటూరు :** రాష్ట్ర వ్యవసాయంలో రెండంకెల అభివృద్ధి సాధిస్తున్నామని అధికారులు చెబుతున్నా రైతుల ఆర్థిక స్థితిగతుల్లో కనీస మార్పులు కానరావడంలేదు. పంటను పీల్చిపిప్పి చేస్తున్న తెగుళ్లు, పుట్టిముంచుతున్న నకిలీ విత్తనాలు, పురుగుమందులతో నష్టాలు సర్వసాధారణమయ్యాయి. బ్యాంకుల నుంచి రుణాలు దక్కకపోవడంతో కౌలు రైతులు పెట్టుబడుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. ఇలా రకరకాల కారణాలు చుట్టుముట్టడంతో మరో దారి లేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత మూడేళ్లలో ఒక్క గుంటూరు జిల్లాలో 54మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, మిర్చి, అపరాలను ఏటా లక్షలాది హెక్టార్లలో సాగు చేస్తుంటారు. మూడేళ్లుగా లాభాలు రాకపోగా పెట్టుబడులు చేజారడంతో రైతుల కుటుంబాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఎకరం భూమిలో మిర్చి సాగుకు కనీసం లక్ష రూపాయలు పెట్టుబడి అవుతుంది. కౌలు రైతులకు మరో రూ.30 వేలు అదనం. ఈ నేపథ్యంలో ఎకరానికి కనీసం 30 క్వింటాళ్ల దిగుబడులు వచ్చి, క్వింటా రూ.6 వేల పైబడి ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ధర ఏమాత్రం తగ్గినా నష్టాల్లో చిక్కుకోవాల్సిందే. గత ఏడాది కనీస ధర లేకపోవడంతో మిర్చి రైతు నిండా మునిగి నష్టపోయారు. దీంతో కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఏడాది జిల్లాలో సాగు చేసిన మిర్చి పంటకు బొబ్బన తెగుళ్లు, ముజాయిక్ వైరస్ తెగులు, ఎర్ర తెగులు చుట్టుముట్టడంతో ఎండిపోతున్నాయి. దిగుబడులు సగానికి పడిపోతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. గత ఏడాది మద్దతు ధరలు లేక నష్టపోతే, ఈ ఏడాది తెగుళ్లు కొంపముంచాయని రైతులు కుమిలిపోతున్నారు.

**గులాబీ రంగు పురుగుతో పత్తి రైతు విలవిల**

పత్తి పంటకు గులాబీ రంగు పురుగు సోకడంతో రైతు తల్లడిల్లిపోతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 1.84 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. కౌలు రైతు అయితే అదనంగా మరో రూ.15వేలు, పంటను గులాబీరంగు పురుగు చుట్టుముట్టడంతో దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. ఆరంభంలో ధర లేకపోవడంతో క్వింటా రూ.3,500 చొప్పున అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎకరానికి ఏడు నుంచి పది క్వింటాళ్లు మాత్రమే దిగుబడులు రావడంతో నష్టాలపాలయ్యారు. కౌలు రైతులు పూర్తిగా అప్పుల్లో మునిగిపోయారు.

**నిండా ముంచుతున్న నకిలీలు**

నకిలీ ఉత్పత్తులకు కేంద్రంగా మారిన గుంటూరు జిల్లా రైతు కుటుంబాల్లోనూ కల్లోలం సృష్టిస్తోంది. నకిలీ పురుగుమందులు, విత్తనాలు, బయో ఉత్పత్తులు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన

- చుట్టుముడుతున్న తెగుళ్లు
- నకిలీ విత్తనాలు, పురుగుమందులు
- కానరాని మద్దతు ధర
- కౌలు రైతులకు బ్యాంకు రుణాల చిక్కులు
- ప్రైవేటు వడ్డీలతో రుణభారం

వ్యవసాయశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ రైతుల ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమవుతున్నారనే విమర్శలు లేకపోలేదు. నకిలీ వ్యాపారులు ఏటా కోట్లాది రూపాయిల నకిలీ ఉత్పత్తులను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించకపోతే రైతుల ఆత్మహత్యల పరంపర మరింత వేగంగా కొనసాగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కౌలు రైతులకు కన్నీరే**

జిల్లాలో 1.60 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. ఈ ఏడాది వీరిలో 36.478 మందికి సుమారు రూ.137 కోట్లు రుణాలు ఇచ్చాయి. మిగిలిన వారికి బ్యాంకులు మొండిచేయి చూపడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు. సాగులో నష్టాలు, అధిక వడ్డీలు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. దీంతో అనేక రైతు కుటుంబాలు ఆధారం లేక రోడ్డున పడుతున్నాయి.



**ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అవసరం**

అన్నదాతల ఆత్మహత్యల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సాగులో నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకునేలా పథకాలు ప్రవేశపెట్టాలని కోరుతున్నారు.

# కొత్త నోట్లతో ఇక్కట్లు



- చెల్లుబాటు కాని రూ. 10, రూ. 50 నోట్లు
- ఇప్పటికీ చెలామణి కాని పది నాణెం
- తూతూ మంత్రంగా అధికారయంత్రాంగం చర్యలు

**రాజధాని ప్రతినిధి- అమరావతి :** మున్నెన్నటూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు కరెన్సీ కష్టాలు ఎదుర్కొంటున్నారు. పెద్దనోట్ల రద్దుతో ప్రారంభమైన ఇబ్బందులు, కొత్త నోట్ల ముద్రణతో మరింత ఎక్కువయ్యాయి. ఏడాదిన్నర కాలంగా వివిధ రూపాల్లో ఎదురవుతున్న కరెన్సీ ఇక్కట్లు ప్రజలకు చుక్కలు చూపెడుతున్నాయి. గతంలో నిరుద్యోగ సమస్య వల్ల, కూలి పనులు దొరక్క, చాలీచాలని వేతనాలతో జీవనం గడవక, లేదంటే ఆదాయానికి మించి ఖర్చులు ఎక్కువైతే అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు పడేవారు. కాని ఇప్పుడు పరిస్థితి డబ్బులు పుష్కలంగా బ్యాంకులో వుండి కూడా తీసుకోలేక, చెలామణిలోవున్న కొత్త నోట్లు మార్కెట్లో చెల్లుబాటు కాక నానా ఇబ్బందులు పడే విచిత్ర పరిస్థితి నెలకొంది. నల్లధనం వెలికితీత, అవినీతి నిర్మూలన, టెర్రరిజం అణచివేత కారణాలు చెప్పి 2016 నవంబరు 8వ తేదీ అర్ధరాత్రి ప్రధాని నరేంద్ర మోడీ రూ. 500 రూ. 1000 నోట్లను రద్దు చేసిన విషయం తెల్సిందే. అప్పటినుండి ఇప్పటివరకు ప్రజలకు కరెన్సీ కష్టాలు తీరలేదు. దాదాపు నాలుగైదె నెలలపాటు డబ్బుల కోసం ఏటీఎంలు, బ్యాంకుల ముందు పడిగాపులు కాసి అష్టకష్టాలు అనుభవించారు. అనేక మంది మృత్యువాత కూడాపడ్డారు. పెద్దనోట్ల రద్దుకు ప్రభుత్వం ఏ కారణాలైతే చెప్పిందో,అవేమీ నెరవేరలేదు గానీ సామాన్యులు మాత్రం నరకం చవిచూశారు. ఇప్పటికీ కరెన్సీ కొరత కొనసాగుతూనే వుంది. ఖాతాదారులు ఇబ్బంది పడుతూనే వున్నారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే మరోవైపు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా అమల్లోకి తెచ్చిన రూ. 10, రూ.50. రూ.200 నోట్లను మార్కెట్లో చెలామణి చేయడం ఇబ్బందిగా మారింది. రూ. 200 నోటు కొంత ఫర్వా లేదుగాని, సహజంగా ఈరెండు నోట్లు చిన్నపాటి వ్యాపారులు, వద్ద పెద్దమొత్తంలో చెలామణిలో వుంటాయి. జామకాయలు, రేగి పండ్లు, కమలాలు, అరటిపండ్లు విక్రయించే చిన్నపాటి వ్యాపారులు, టీ కొట్లు, సర్వీసు ఆటోలు, సిటీ బస్సుల్లోనూ ఎక్కువగా వినియోగంలో వుంటాయి. వీరంతా ఆ కొత్త నోట్ల డిజైన్ చూసి తీసుకోవడానికి భయపడుతున్నారు. గతంలో కొన్ని రకాల చాక్లెట్లు బిజినెస్ పెంపు కోసం ఇటువంటి రంగు కాగితాల రూపంలో రూ. 10 నుండి రూ. 1000వరకు నోట్లను ముద్రించి అమ్మేవారు. వీటికి పిల్లలు నుండి పెద్దల వరకు గేమ్స్‌ను పందాలు కాసుకుంటూ సరదాగా ఆడుకునేవారు. ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించిన కొత్త నోట్లు కూడా అలాగే వున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కొత్త నోట్ల డిజైన్లు వాటికంటే అధ్వాన్నంగా వున్నాయని, దీంతో అవి దొంగనోట్లో, ఒరిజినల్ నోటులో అర్థంగాక తీసుకోవడానికి వెనుకాడుతున్నామని వ్యపారులు చెబుతున్నారు.

## రాజీవ్ కనకాల తల్లి కన్నుమూత



**హైదరాబాద్:** సీనియర్ నటుడు దేవదాస్ కనకాల సతీమణి లక్ష్మీదేవి కన్నుమూశారు. అనారోగ్యంతో శనివారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల పలు వురు టాలీవుడ్ సినీ ప్రముఖులు, ఆర్టిస్టులు సంతాపం తెలిపారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ('మా') అధ్యక్షుడు శివాజీ రాజా, ప్రధాన కార్యదర్శి వి.కె. నరేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దేవదాస్ అనేక సినిమా ల్లో ప్రధాన పాత్రలు పోషించారు. ఓ యాక్టింగ్ స్కూల్‌ను కూడా నడిపారు. ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల దాన్ని మూసివేశారు. నటుడు రజీవ్ కనకాల దేవదాస్-లక్ష్మీదేవిల కుమారుడన్న సంగతి తెలిసిందే. ప్రముఖ యాంకర్ సుమ వీరి కోడలు.

## శ్రీనివాసరెడ్డికి పొట్టిశ్రీరాములు వర్సిటీ ప్రతిభా పురస్కారం



**హైదరాబాద్ :** జర్నలిస్టు ఉద్యమ జాతీయనాయకులు, మన తెలంగాణ దినపత్రిక సంపాదకులు కె. శ్రీనివాసరెడ్డి (కేఎస్ఆర్)ని పత్రికారంగంలో విశిష్ట సేవలందించినందుకుగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ మేరకు యూనివర్సిటీ ప్రకటించింది. ప్రతిభా పురస్కారానికి ఎంపికైన శ్రీనివాసరెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) అభినందనలు తెలియజేశాయి.

## అధికార దాహార్తుల చేతిలో బందీగా వర్జీనియా శ్రీవేంకటేశ్వర లోటస్ ఆలయం

(మొదటిపేజీ తరువాయి)

దంపతులు అంతర్గతంగా తమకు అనుకూలంగా వ్యవహరించే ట్రస్టు బోర్డు సభ్యులను మెజారిటీ బృందంగా ఏర్పరుచుకుని ఆలయ అక్రమాలకు నియంతృత్వ పోకడలో తెరలేపారు. 2014, 2015, 2016 ఏళ్లకు గానూ 8మిలియన్ డాలర్లు ఖర్చుతో ఆలయ నిర్మాణం జరిగింది. మెజార్టీ సభ్యుల అండతో ఈ సంవత్సరాల్లో నిర్వహించిన ఖర్చుల తనిఖీకి సైతం ఆహారం దంపతులు మరియు వారి అనుచరులు సహకరించలేదు. ఈ చర్యలకు విసుగెత్తి మొత్తం 15మంది సభ్యులు కలిగిన ట్రస్టు బోర్డు నుండి ఇరువురు సభ్యులు రాజీనామా చేశారు. ఆలయ పద్దుల తనిఖీకి అడ్డుపడుతున్నందుకు గానూ, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినందుకు గానూ ట్రస్టు బోర్డు సభ్యుడైన వారణాసి గోపాల్ ఫెయిర్‌ఫ్యాక్స్ కౌంటీ సర్క్యూట్ కోర్టులో చైర్మన్ ఆహారం రవి, వారి మెజార్టీ అనుచర సభ్యులు ఆహారం వాసంతి, వెంకట్ బసవరాజు, సెల్వ జయరామన్, వెంకట కోసూరి, సంపత్ కృష్ణన్, బాలాజీ రామానుజం, మేళ్లచెరువు వెంకటరమణలపై దావా వేశారు. ఆలయానికి తాను 6లక్షల డాలర్లు అప్పుగా ఇచ్చామని విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న ఆహారం దంపతుల నుండి సరైన ఆధారాలను సమర్పించవలసిందిగా గోపాల్ అడిగారు. దావా వేయడానికి పూర్వం గోపాల్ వారణాసి తన సొంత ఖర్చులతో ఆహారం బృందం సమర్పించిన దస్తావేజులన్నింటికీ ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించారు. ఈ ఫోరెన్సిక్ ఆడిట్‌లో నిధుల ప్రవాహంలో పారదర్శక లోపాలు ఉన్నయని తేలింది. రాజ్యాంగ విరుద్ధంగా తమ పదవీకాలానికి ఉన్న పరిమితులను సైతం ఉల్లంఘించారని గోపాల్ ఆరోపించారు. చైర్మన్ నేతృత్వంలో మెజార్టీ సభ్యుల అక్రమాల వలన ఆలయ రాజ్యాంగానికి విలువ లేకుండా పోయిందని, అమెరికా ఆదాయ పన్ను శాఖ నిబంధనలు కాలరాశారని, ఇది ఆలయ ప్రతిష్ఠకు మచ్చ తీసుకురావడంతో పాటు సంస్థ మూలాలను సైతం దారుణంగా ప్రభావితం చేస్తుందని గోపాల్ తన దావాలో ఆవేదన వెలిబుచ్చారు. చైర్మన్ పదవీకాలం ఒక ఏడాది మాత్రమేనని ఆలయ రాజ్యాంగం ఘోషిస్తున్నా, ఆహారం రవి గత తొమ్మిదేళ్లుగా ఆ పీఠంపై ఏకఛత్రాధిపత్యం చేస్తున్నారని, బోర్డు కనుసన్నల నుండి తప్పించి అన్ని కార్యకలాపాలను తన వ్యక్తిగత పరిధిలోకి తీసుకుని వెళ్లారని గోపాల్ పేర్కొన్నారు. దావాలో 2014-16 కాలానికి పద్దుల తనిఖీ వైఫల్యం పూర్తిగా చైర్మన్ బాధ్యతారాహిత్యమేనని ఆరోపించారు. ఈ కాలంలోనే 8మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. చైర్మన్ తాను లోనుగా ఇచ్చినట్లు పేర్కొంటున్న 6లక్షల డాలర్లకు ధృవీకరణ పత్రాలు సమర్పించలేదని పేర్కొన్నారు. భక్తులకు ఓ అద్భుత ధార్మిక క్షేత్రాన్ని అందించాలనే లక్ష్యంతో వారణాసి గోపాల్ తన సొంత నిధులను ఖర్చు చేసి ఈ దావా ద్వారా 8మంది సభ్యులు కలిగిన మెజార్టీ ట్రస్టు బోర్డుపై న్యాయపోరాటాన్ని ప్రారంభించారు. గోపాల్ వారణాసితో పాటు ఆహారం దంపతులతో ఏకీభవించని మిగిలిన ట్రస్టు బోర్డు సభ్యులు సైతం ఆలయ కార్యక్రమాలు మరియు పరిపాలనా బాధ్యతలు భక్తులు, స్వచ్ఛంద్ర కార్యకర్తల ద్వారా జరిపించాలని ఆకాంక్షిస్తున్నారు. మెజార్టీ సభ్యులు కలిగిన ఆహారం రవి ఆధ్వర్యంలోని కార్యవర్గం జనవరి 21న సమావేశమై గోపాల్ వారణాసి తమపై వేసిన దావాను ఎదుర్కొనేందుకు ఆలయ నిధులను వినియోగించుకునేలా తీర్మానాన్ని ప్రవేశపెట్టి తమ మెజార్టీతో ఆమోదముద్రను సైతం వేసేసుకున్నారు. ఇదే సమావేశంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించి, పదవులను తమలో తామే తిరిగి పంచుకున్నారు. ఆలయం పట్ల బాధ్యత కలిగిన పలువురు ప్రవాస ప్రముఖులు ఆహారం కుటుంబ పాలనలో సాగుతున్న నిరంకుశ ధోరణుల పట్ల తమ ఆందోళనను వెలిబుచ్చుతున్నారు. న్యాయపోరాటం ద్వారా ఆలయ వ్యవహారాల్లో గుణాత్మక పరివర్తన సిద్ధించాలని, తద్వారా భక్తుల్లో ఆలయం పట్ల విశ్వాసాన్ని పెంచాలని ఆలయ శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

## మార్చి 12 నుంచి గ్రూప్-1 ఇంటర్వ్యూలు

- ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు
- అర్హులైన అభ్యర్థుల వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో...

**రాజధాని ప్రతినిధి అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 ఇంటర్వ్యూలకు 151 మంది అభ్యర్థుల్ని ఎంపిక చేశారు. ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ నంబరు-36, 2016లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగావున్న 78 పోస్టులకు రాత పరీక్షలను నిర్వహించిన విషయం విదితమే. మెయిన్స్ రాత ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. మార్చి 12 నుంచి 23 వరకూ ప్రతిరోజు రాత పరీక్షలో కేటరీల వారీగా ప్రతిభ చూపిన 151 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. మార్చి 12 నుంచి 23వరకూ ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఇంటర్వ్యూలు కొనసాగుతాయి. తొలిరోజు 16 మందికి, మిగిలిన పని దినాల్లో రోజుకు 15 మంది చొప్పున అభ్యర్థులను ఇంర్వ్యూలు చేస్తారు. ఇంటర్వ్యూలు ముగిసిన కొద్దిరోజుల్లో ఫలితాల్ని వెల్లడించే దిశగా కమిషన్ కార్యాలయం అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇంటర్వ్యూలకు అర్హులైన అభ్యర్థుల వివరాల్ని ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. 151 మందికి వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ లేఖలు పంపనున్నారు. గ్రూప్-1 మెయిన్స్, ఇంటర్వ్యూలలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. అభ్యర్థుల్ని ఇంటర్వ్యూలు చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేడర్‌కు చెందిన ఏఐఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీపీఎస్సీ కమిషన్ నియమించింది.

**ట్రాన్స్‌కోలో 382 పోస్టుల భర్తీకి అనుమతి**

ఏపీ ట్రాన్స్‌కోలో వివిధ కేటగిరీలకు చెందిన 382 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎలక్ట్రికల్ సుపరింటెండెంట్-1 ఎలక్ట్రికల డివిజనల్ ఇంజనీర్-19 ఎలక్ట్రికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్-163, అసిస్టెంట్ ఇంజనీర్-171 సివిల్ సూపరింటెండెంట్-1, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-10, సివిల్ డివిజనల్ ఇంజనీర్-11, డిప్యూటీ సీసీఏ- 1, ఎస్ఏఓ-5 పోస్టులున్నాయి.

## జూన్21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించే అంశంపై చర్చిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ చెప్పారు. సచివాలయంలో ఆయన తన శాఖ అధికారుతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. త్వరలో కర్నూలులో స్టేట్ క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని, త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఆయుష్ శాఖలో ఉన్న ఆసుపత్రులను తక్షణమే బలోపేతం చేయాలని, ఆయా ఆసుపత్రులలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. వెల్‌నెస్ సెంటర్లు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ ఆయుర్వేద మందులను అరికట్టాలని సూచించారు. యోగా, న్యాచురోపతిపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి, అనంతపురం జిల్లా హిందుపురం, చిత్తూరు జిల్లా మదనపల్లి, నెల్లూరు జిల్లా అత్మకూరు ప్రకారం జిల్లా మార్కాపురం ఆసుపత్రులను జిల్లా ఆసుపత్రులుగా మార్చాలని ఆర్థిక శాఖకు నివేదిక పంపించామన్నారు. నెల్లూరు ప్రభుత్వ వుద్యశాలలో ఎస్సార్‌లుగా పనిచేస్తున్న వైద్యులకు జీతాలు చెల్లింపు విషయంలో ట్రెజరీ డైరెక్టర్‌తో మంత్రి కామినేని మాట్లాడి డాక్టర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని అదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో శిథిలావస్థకు చేరిన భవనాలను వెంటనే తొలగించాలని, ఆయుష్, ఏపీ శాక్స్, ఐపీఎం శాఖల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి కామినేని అధికారులను కోరారు.

## రాజ్యసభలో రెండు బిల్లులు ప్రవేశపెట్టిన విజయ్‌సాయిరెడ్డి



**న్యూఢిల్లీ :** వైసీపీ ఎంపీ విజయ్‌సాయిరెడ్డి రాజ్యసభలో రెండు ప్రైవేటు మెంబరు బిల్లులు ప్రవేశపెట్టారు. ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించాలని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఓబీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధత కల్పించేందుకు వైసీపీ మద్దతిస్తోందన్నారు. బీసీ రిజర్వేషన్లకోసం ప్రైవేటు మెంబర్ బిల్లు పెట్టామని, ఆర్టికల్ 330ఏ, ఆర్టికల్ 332 ఏ, రెండు సవరణలను ప్రతిపాదించామన్నారు. బీసీల హక్కులను పరిరక్షించేందుకు వైసీపీ కట్టుబడి ఉందన్నారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధత కల్పించే బిల్లుకు వైసీపీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ఆర్టికల్ 15(4), 15(5), 16(4)ను ప్రతిపాదిస్తూ మరొక బిల్లు, బీసీలకు ప్రభుత్వ ఉద్యోగాలు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన కల్పించాలని బిల్లు పెట్టామన్నారు. ఎస్సీ, ఎస్టీల్లాగే జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లివ్వాలని, ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ల జోలికెళ్లకుండా వాటికి కొనసాగించాలన్నారు.

## మార్చి 31 నాటికి రాష్ట్రమంతటా ఈ-ఆఫీస్

### సీఎస్ దినేష్‌కుమార్



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** మార్చి 31లోగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను (పేపర్ లెస్ కార్యాలయాలు) ఈ-ఆఫీస్ విధానం కిందకు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ వెల్లడించారు. సచివాలయంలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటి సలహాదారు జె. సత్యనారాయణతో కలిసి ఇంటిగ్రేషన్ ఆఫ్ (ఇ-నిధి) ఎస్ఎపి తో ఈ-ఆఫీస్ మరియు ఆధార్ అనుసంధానిత బయోమెట్రిక్ హాజరు అమలుకు సంబంధించి ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే మార్చి 31లోగా రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఈ-ఆఫీసులు (పేపర్ లెస్ కార్యాలయాలుగా) తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల సత్వర పరిష్కారానికి అవకాశం కలగడమేగాక ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారాన్ని తగ్గించేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర సచివాలయంతో పాటు రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యాలయాలు కొన్ని జిల్లాల్లో జిల్లా కార్యాలయాలను ఈ-ఆఫీసు కిందకు తీసుకురావడమేగాక బయోమెట్రిక్ విధానాన్ని కూడా అమలులోకి తెచ్చామన్నారు. మిగతా అన్ని కార్యాలయాలు పూర్తిగా ఈ-ఆఫీసు పరిధిలోకి తెచ్చేందుకు మరియు ఆధార్ అనుసంధానిత ఎలబుల్డ్ బయోమెట్రిక్ హాజరు విధానం కిందకు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎస్ చెప్పారు. అంతేగాక అన్ని శాఖల్లో పనిచేసే ఉద్యోగులను వారికి సంబంధించిన వివరాలను హ్యూమన్ రిసోర్సు మేనేజిమెంట్ సిస్టమ్ కింద ఇంటిగ్రేట్ చేయడం జరుగుతుందని సిఎస్ చెప్పారు. మార్చి 31లోగా ఈ-ఆఫీస్ విధానాన్ని పూర్తిగా అమలులోకి తెచ్చేందుకు వీలుగా అవసరమైన సాఫ్ట్ వేర్, హార్ట్ వేర్లను ఏర్పాటు చేసుకునేందుకు అన్నిశాఖలు ఒక ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.

## 10,11న నాస్తిక కుంభమేళాలు

**నాస్తిక సమాజం రాష్ట్ర కార్యదర్శి అరుణ్‌కుమార్**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దేశంలో ఆధ్యాత్మికం పేరుతో వివిధ మతాలు నిర్వహిస్తున్న జాతరలు, కుంభమేళాలు, హజ్‌యాత్రలు, సాంప్రదాయ మత పండుగులకు ప్రత్యామ్నాయంగా 26 ఏళ్ల నుంచి జాతీయ నాస్తిక మేళాను నిర్వహిస్తున్నామని నాస్తిక సమాజం రాష్ట్ర కార్యదర్శి మోతుకూరి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. విజయవాడ బందరురోడ్డు సమీపంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో నాస్తిక సమాజం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 10,11తేదీల్లో మంగళగిరి సమీపంలోని నిడమర్రు రావణ మైదానంలో నిర్వహించనున్న నాస్తిక సమాజం రాష్ట్ర సమావేశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భౌతికవాద, హేతువాద భావాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమాల ద్వారా మూఢనమ్మకాలను నిర్మూలించగలమని ఆయన స్పష్టం చేశారు. నాస్తిక సమాజం సీనియర్ నాయకులు వి. ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓపీడీఆర్ నాయకులు కె. కోటేశ్వరరావు, ఇఫ్టూ నాయకులు కూరపాటి రామారావు సంఘం నాయకులు ఎస్కే లతీఫ్ పాల్గొన్నారు.

# రంగాల వారీగా బడ్జెట్ కేటాయింపులు



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ, ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యన్ నేతృత్వంలో బడ్జెట్ రూపకల్పన జరిగింది. అయితే ఈ బడ్జెట్ రాబోయే ఎన్నికల కోసమే అన్నట్లుగా ఉందని ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ బిల్లు ప్రధానంగా దేశ వ్యాప్తంగా ఉన్న 600రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం 1.48 లక్షల కోట్లు కేటాయించింది. వీటిలో 18వేల కిలోమీటర్లు మేర డబుల్ రైల్వే లైన్లను పునరుద్ధరణకు ప్రత్యేక శ్రద్ధ చూపించింది.

తాగునీటి పథకం కింద - రూ.77,500కోట్లు,రోడ్లు, మౌలిక వసతులకు - రూ.9.64లక్షల కోట్లు,99నగరాల అభివృద్ధి కోసం - రూ. 2.04లక్షల కోట్లు

187 ప్రాజెక్టులో భాగంగా చెరువులు, నదీజలాల శుబ్రత కోసం కేంద్రప్రభుత్వం చేపట్టిన నమామి గంగ పథకం కింద 10 పర్యటల కేంద్రాల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు. నమామి గంగ పథకం కింద 187 ప్రాజెక్టులు, 10 పర్యాటక కేంద్రాల అభివృద్ధి, ఉద్యోగులు సంక్షేమం కోసం రానున్న మూడేళ్లకు ప్రభుత్వం చెల్లించే ఈపీఎఫ్ 8.33శాతం నుంచి 12శాతానికి పెరిగింది. టెక్స్‌టైల్ రంగానికి రూ.7,140కోట్లు.ముద్ర యోజన పథకం కింద మహిళలలకు 75శాతం రుణాల కేటాయింపు. 2015వరకు ఉన్న భారత జనాభాలో 20శాతం మంది మాత్రమే జీవిత బీమా పాలసీని కలిగి ఉన్నారు. అయితే ఈ జీవిత బీమాపాలసీని పెంచేలా పీఎం మోడీ "ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమాయోజనా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ పథకంలో రెండు కోట్ల కుటుంబాలకు లబ్ది పొందేలా బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. జన్‌ధన్ యోజనలో భాగంగా 60వేల కోట్ల బ్యాంకు ఖాతాలకు బీమా సౌకర్యం ,దళితుల కోసం రూ.56వేల కోట్లు,ఆదివాసీల కోసం రూ.32,508కోట్లు ,ఏకలవ్య పాఠశాలలు చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.3,790కోట్లు, వైద్యరంగానికి 1.38లక్షల కోట్లు, గ్రామీణ పారిశుధ్య పథకానికి రూ.16,713కోట్లు,ప్రధాని సౌభాగ్య పథకం లో భాగంగా రూ.16వేల కోట్ల బడ్జెట్ తో నాలుగు కోట్ల గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు.వ్యవసాయ ఆధారిత పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర,ప్రతీ పౌరునికి సమీపంలో వెల్‌నెస్ సెంటర్లు, వాటి ఏర్పాటుకు రూ.1200కోట్లు కేటాయించారు.మహిళా స్వయం సహాయక బృందాలకు రూ.75వేల కోట్లు, క్షయ రోగుల సంక్షేమం కోసం రూ.600కోట్లు.

మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక కళాశాల ఏర్పాటు. 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆస్పత్రులు,రూ.330 ప్రీమియం చెల్లింపుతో 10 కోట్ల పేద కుటుంబాలకు రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా, విద్యారంగంలో మౌలిక సౌకర్యాలకు రూ.లక్ష కోట్లు, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఆరోగ్య కేంద్రాలకు రూ.1200కోట్లు, వడో దరలో రైల్వే విశ్వవిద్యాలయం, బ్లాక్‌తబోర్డు నుంచి డిజిటల్ బోర్డు , వ్యవసాయ రుణాలకు రూ.11లక్షల కోట్లు, జాతీయ జీవనోపాధి కార్యక్రమా నికి రూ.5,750కోట్లు,ఉజ్వల యోజన లో భాగంగా 8కోట్లమంది గ్రామీణ మహిళలకు గ్యాస్ కనెక్షన్లు,మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖలకు రూ.10,000 కోట్లు, జాతీయ వెదురు పరిశ్రమల కోసం రూ.1,290 కోట్ల కేటాయింపులు జరిపారు. జాలర్లకు క్రెడిట్ కార్డులు, 42 మెగాఫుడ్ పార్కుల కోసం రూ.1400 కోట్లు, ఆపరేషన్ గ్రీన్ కోసం రూ.500కోట్లు. పర్‌ఫ్యూమ్స్, ఆయిల్స్ కోసం రూ.200కోట్లు.గామీణ వ్యవసాయ మార్కెట్లకు రూ.2000 కోట్లలను కేటాయింస్తూ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బిల్లు ను ప్రవేశపెట్టారు.

# ప్రాంతీయ పాస్‌పోర్టు కేంద్రంగా విజయవాడ

- ఆర్‌పీఓ పరిధిలో 8 జిల్లాలు
- గుంటూరు, చిత్తూరు, ఒంగోలు, అనంత, కృష్ణాలో పీఓపీఎస్‌కేలు



**రాజధాని ప్రతినిధి- అమరావతి :** విజయవాడ పాస్‌పోర్టు సేవా కేంద్రం (పీఎస్‌కే) త్వరలోనే పూర్తిస్థాయి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంగా (ఆర్‌పీఓ) మారనుంది. ఈ ఏడాది మార్చి తర్వాత నుంచి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం కార్యకలాపాలు ప్రారంభమయ్యేఅవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాస్‌పోర్టు సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే విజయవాడ పీఎస్‌కేను పర్తిస్థాయి ఆర్‌పీఓగా మార్చుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. విజయవాడ ఆర్‌పీఓ పరిధిలోని మూడు కియోస్కోలకు అదనంగా మరో ఐదింటిని ఏర్పాటు చేయనున్నారు. విదేశీ వ్యవహారాశాఖ, పోస్టల్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకుని, హెడ్ పోస్టాఫీసులలో పాస్ సేవలను అందిస్తోంది. అందులో భాగంగానే విజయవాడ పాస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఓపీఎస్‌కే) పని చేస్తున్నారు. మారుమూల గ్రామాలకు సేతం సేవలందించే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా 236 పోస్టాఫీసుల్లోనే పాస్‌పోర్టు సేవా కేంద్రాలను కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగానే ప్రస్తుతం ఉన్న మూడు కియోస్కోస్‌తోపాటు గుంటూరు, ఒంగోలు, చిత్తూరు, అనంతపురం, కృష్ణాజిల్లా ల్లోనూ పోస్టల్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విజయవాడ, తిరుపతిలో ప్రస్తుతం పాస్‌పోర్టు సేవా కేంద్రాలు పని చేస్తుండగా, రెండు నెలల్లో విజయవాడ పూర్తిస్థాయి ప్రాంతీయ పాస్‌పోర్టు కేంద్రంగా మార్చే కసరత్తు దాదాపు పూర్తి కావచ్చింది.

**మచిలీపట్నంలో పోస్టల్ సేవా కేంద్రం**

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పోస్టల్ పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పాస్‌పోర్టు విభాగం అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. తూర్పు కృష్ణాలోని మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ ప్రాంతాలకు మచిలీపట్నం అందుబాటులో ఉంటుంది. కొత్తగా ఏర్పాటు కానున్న విజయవాడ ఆర్‌పీఓ పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లురు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలను చేర్చనున్నారు. మరోవైపు విశాఖ కేంద్రంగా ప్రాంతీయ పాస్‌పోర్టు కేంద్రం పరిధిలో శ్రీకుకాళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి. విజయవాడ కేంద్రంగా పూర్తిస్థాయి ఆర్‌పీఓ సేవలు ప్రారంభంకానున్న నేపథ్యంలో కృష్ణాజిల్లాలో పీఓపీఎస్‌కేను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తిరుపతిలో ఇప్పటికే పీఎస్‌కే ఉండగా, చిత్తూరు కేంద్రంగా పీఓపీఎస్‌కేను ఏర్పాటు చేయనున్నారు. అనంతపురం, గుంటూరు, ఒంగోలులోనూ పీఓపీఎస్‌కేలు ఏర్పాటైతే పాస్‌పోర్టు సేవ ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**పీఓపీఎస్‌లకు సిబ్బంది కొరత**

ప్రజలకు పాస్‌పోర్టు సేవలందింస్తున్న పీఓపీఎస్‌కేలను సిబ్బంది కొరత వెంటాడుతోంది. పోస్టల్‌శాఖతో చేసుకున్న ఒప్పందం మేరుకు హెడ్ పోస్టాఫీసులలో పాస్‌పోర్టు సేవలపై అనుభవం ఉన్న సిబ్బంది అంతగా లేకపోవటంతో పాస్‌పోర్టు సేవల్లో జాప్యం జరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోస్తా, రాయలసీమల్లో విదేశాల్లో చదువుకునేందుకు, ఉద్యోగాలకోసం వెళ్లే వారి సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుండటంతో పాస్‌పోర్టు సేవలను మరింత వేగవంత చేయాల్సి ఉంది. పోలీసు దర్యాప్తు ఒక్కరోజులో పూర్తవుతుండగా పాస్‌పోర్టు మంజూరుకూడా వేగవంతం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాలమ్

# మనిషీ.... ఓ!మనిషీ!!

- చేతిలో డబ్బు లేకపోతే ఇంట్లో ఉన్న కూరగాయలు తినేసి ఊరుకుంటావ్.. జేబునిండా డబ్బు ఉంటే స్టార్ హోటల్‌కు వెళ్లి అవే కూరగాయలు తిని ఆనందిస్తావ్..!
- డబ్బు లేని రోజున సైకిల్ మీద ఆఫీసుకు వెళతావ్.. డబ్బులు ఎక్కువైతే అదే సైకిల్ ఇంట్లోనే ఎక్కి ఎక్సర్‌సైజులు చేస్తావ్...!
- డబ్బు లేనప్పుడు సంపాదన కోసం చెప్పులు అరిగేలా నడుస్తావ్.. డబ్బు ఎక్కువైతే పెరిగిన కొవ్వు కరిగించుకోనేందుకు నడుస్తావ్...!

మనిషి....ఓ!మనిషీ!!

- ఇలా నిన్ను నీవు మోసం చేసుకొనేందుకు... ఏ రోజునా వెనకడుగు వేయవ్!
- డబ్బు లేనప్పుడు కుదురుకొనేందుకు పెళ్లి చేసుకోవాలనుకుంటావ్ డబ్బు ఎక్కువయినప్పుడు విడాకులు కావాలనుకుంటావ్...!
- డబ్బు లేనప్పుడు.. నీ భార్యనీ సెక్రటరీ అవుతుంది.. డబ్బు ఎక్కువైతే... నీ సెక్రటరీయే భార్య అవుతుంది...!
- డబ్బు లేనప్పుడు సంపన్నుడిలా నటిస్తావు... డబ్బు ఉన్నప్పుడు నిరుపేదలా నటిస్తావు...!
- మనిషి...ఓ!మనిషీ!! జీవితంలో ఎన్నడూ... సత్యానికి దగ్గరగా ఉండవ్...!
- షేర్ మార్కెట్.. అంతా మోసం అని అరుస్తావ్... అయినా స్పెక్యులేషన్ మానవ్..!
- డబ్బు మహా చెడ్డది అంటావ్.. అయినా సంపదను పోగుచేయడం మానవ్...!
- పదవులు వస్తే అందరికీ దూరం అయిపోతాం అని లెక్చరిస్తావ్.... అయినా పదవుల వెంటపడతావ్...!
- మనిషి...ఓ!మనిషీ!! నువ్వో చిత్రం! నీవు అనుకున్నది చేయవు...!
- చేసేది చెప్పవు...! మనిషీ...ఓ!మనిషీ!!

**నువ్వో మహా విచిత్రం!!**

జీవితంలో ఏది శాశ్వతం కాదు. మనకు కూడా మరణం ఉందన్న విషయం మరువకూడదు. అందుకే, బతికనాళు ఎవరిని ద్వేషించకుండా, అందరిని కలుపుకుంటూ, అందరితో సంతోషంగా జీవిస్తూ, అందరికి ప్రేమనుపంచుకుంటూ, అందరి ప్రేమను పొందుతూ.. పెదవిపై ఎల్లప్పుడూ చిరునవ్వు ఉండేలా జీవించమంటున్నాను....


# రాజధాని క్లాసిఫైడ్స్

వాణిజ్య, క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్రదించండి
**9440662699**

### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

### రెంటల్స్

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మల్కాపురం**
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

### ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టీల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9676844442

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### రెంటల్స్

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు. - మేనేజర్


## బక్కచిక్కుతున్న గిరిజన సంక్షేమం

### తగ్గిపోతున్న నిధులు

**న్యూఢిల్లీ :** సమాజంలో ఆర్థికంగా అణగారిన గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామంటూ ప్రకటనలు గుప్పించడం పాలకులకు ఆనావాయితీ అయింది. సంక్షేమ పథకాలను ఆర్భాటంగా ప్రకటించడంలో కనబరిచిన ఉత్సాహం ఆయా పథకాలకు అవసరమైన నిధుల కేటాయింపులో ప్రదర్శించడం లేదు. గిరిజన సంక్షేమం పట్ల బీజేపీ పాలకులకులు ప్రకటనల్లో ఒకరకంగానూ, నిధుల కేటాయింపుల్లో మరో రకంగానూ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారనడానికి ఇది ఒక ఉదాహరణ.2016 డిసెంబరు 12న లోక్‌సభలో ప్రసంగిస్తూ గిరిజనుల సంక్షేమం కోసం మూడేళ్ల క్రితం ప్రారంభించిన వనబంధు కళ్యాణ్ యోజన పథకానికి ఈఏడు కేవలం కోటి రూపాయల నిధులను మాత్రమే కేటాయిస్తున్నట్లు గిరిజన వ్యవహారాల మంత్రి జస్వంత్ సిన్హా సుమన్‌భాయ్ భభోర్ ప్రకటించారు. గత మూడేళ్లలో ఏఏటికాయేడు నిధుల కేటాయింపులు తగ్గించుకుంటూ వస్తున్నారనే విమర్శ ఉంది. తొలుత 2014లో పది రాష్ట్రాల్లో పథకాన్ని అమలు జరిపేందుకుగాను ప్రతి రాష్ట్రానికీ రూ.100 కోట్లను కేటాయించారు. 2015-16లో పథకం అమలును 21 రాష్ట్రాలకు విస్తరించారు. ఒక్కో రాష్ట్రానికీ రూ.200ల కోట్లను కేటాయించారు. 2016-17లో ఈ పథకం అమలుకు కేవలం కోటి రూపాయల నామమాత్రపు మొత్తాన్ని కేటాయించారు. ఇదే పథకం కాదు. గిరిజన ఉప ప్రణాళిక (టీఎస్‌పీ) కింద కేటాయించే నిధులకూ కోత పెడుతూ వచ్చారు. 2013 నుంచి 2017 వరకు టీఎస్‌పీ కింద కేంద్ర కేటాయించే నిధులు 10శాతానికి పరిమితమైనాయి. గ్రామీణ గిరిజనుల్లో 45శాతం మంది, పట్టణ ప్రాంతాల్లో 24శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. గత నాలుగు బడ్జెట్లుగా గిరిజనుల వృత్తినైపుణ్యాన్ని పెంచేందుకు నైపుణ్యాభివృద్ధికి కేటాయించే నిధులు 50 శాతానికిపైగా తగ్గిపోయాయి. 2014-15లో మూలధన వ్యయం కింద రూ.70కోట్లను కేటాయించగా తాజాగా ఈకేటాయింపుల్లో ఎదుగూబొదుగూ లేకుండా రూ.60కోట్ల దగ్గరే నిలిచి పోయాయి. గిరిజనుల విద్యకు కేటాయింపులు నిరాశగొలిపేవిగా ఉన్నాయి. గిరిజన సంక్షేమం ఎలా సాధ్యమన్న ప్రశ్నకు నిధుల కేటాయింపులు తగ్గించుకుంటూ పోతున్న బీజేపీ పాలకులు బదులివ్వాలి.

## బీజేపీకి రోజులు దగ్గరపడ్డాయి : మమత



**పశ్చిమ బెంగాల్ :** తాజాగా జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించడంతో తృణముల్ పార్టీ చీఫ్ మమతాబెనర్జీ ఉత్సాహం రెట్టింపయింది. దీంతో ఆమె బిజెపిపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఉప ఎన్నికల ఫలితాలు కాషాయ పార్టీకి వీడ్కోలు ఘంటికలు అని అభివర్ణించారు. 2019 తర్వాత దేశంలో టెలిస్కోప్‌లో చూసినా బిజెపి జాడ కనిపించదని జోష్యం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కూడా ఆమె తీవ్రంగా స్పందించారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లేదని ఆమె విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి ప్రజలను పాలించడానికి తగదని ఆమె వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెంగాల్‌లో బిజెపితో కమ్యూనిస్టులు కలిసి పనిచేశారని ఆమె ఆరోపించారు. మార్క్సిస్టులతో దోస్తీని ఇప్పటికీ కొనసాగిస్తున్న కాంగ్రెస్ బెంగాల్‌లో తన అస్తిత్వాన్ని కూడా కోల్పోయిందని ఆమె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, సిపిఎం పార్టీలు ఇటీవల వెలువడిన ఉప ఎన్నికల ఫలితాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలని ఆమె హితవు పలికారు.

ఉలిబేరియా లోక్‌సభ స్థానంలోను, నౌపారా అసెంబ్లీ స్థానంలోను బిజెపి రెండో స్థానంలో నిలవగా, సిపిఎం మూడో స్థానంలోను, కాంగ్రెస్ నాల్గవ స్థానంలోను నిలిచాయి. ఇంత దారుణమైన ఫలితాలు వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్, సిపిఎంలు సిగ్గులేకుండా ప్రవర్తిస్తున్నాయని ఆమె అన్నారు.

తృణముల్ కాంగ్రెస్ మత సామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని గట్టిగా నమ్ముతుందని ఆమె స్పష్టం చేశారు. తన జీవితం ప్రజలకే అంకితమనితన ఆశయాలకు అనుగుణంగానే పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. అదే విధంగా పార్టీని వీడిన ముకుల్ రాయ్‌పై ఆమె పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గతంలో తమ పార్టీలో కొందరు ద్రోహులు ఉండేవారని ప్రస్తుతం అటువంటి వారు లేరని ఆమె వ్యాఖ్యానించారు.

# బడ్జెట్ బాదుడు... సామాన్యుడు విలవిల..



ప్రధాని మోడీ ప్రభుత్వం మొదటి నుంచి సామాన్యులను, మధ్యతరగతి వారిని లక్ష్యంగా ఎంచుకొని పన్నులు పెంచుతూ వారి నడ్డి విరుస్తోంది. ప్రస్తుత బడ్జెట్‌ను కూడా ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఆ విధంగానే రూపొందించారు. దీంతో అత్యవసర ధరలన్నింటికీ రెక్కలు వచ్చాయి. దీంతో సామాన్యుడు విలవిల లాడిపోతున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ధరలను అదుపుచేయడం లేదు సరికదా.. ఉద్దేశపూర్వకంగా ప్రతిఏడాది నిత్యావసర వస్తువులన రేట్లను పెంచుతూ కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోంది.

ఈ సారి బడ్జెట్‌లో రేట్లు పెరిగిన జాబితా పెద్దగానే ఉంది. పండ్ల రసాలు, షేవింగ్ క్రీమ్ లు, డియోడ్రెంట్ లు, టాయ్ లెట్ స్ప్రేలు, టైర్లు, చెప్పులు, రంగురాళ్లు, చాపలు, చేతి గడియారాలు, పాకెట్ వాచ్‌లు, గడియారాలు, ట్రై సైకిట్స్, పిల్లల ఆటబొమ్మలు, వీడియోగేమ్ లు, సిగరెట్ల ధరలు కూడా పెగరనున్నాయి. బ్రాండెట్ నూనెల ధరలు కూడా భారీగానే పెరగనున్నాయి. ఇంకా సన్ గ్లాసెస్, పెర్ ఫ్యూమ్స్, కుక్కల ఆహారం, తదితర వస్తువల ధరలు కూడా పెరగనున్నాయి.

మధ్యతరగతి వర్గాలు ఉపయోగించే సెల్ ఫోన్లు, టీవీల ధరలపై బడ్జెట్ ప్రభావం కనిపించనుంది. ప్రజలు బాగా వాడుతున్న వీటి పై పన్ను వడ్డన పెంచింది ప్రభుత్వం. పలితంగా టీవీలు, సెల్ ఫోన్ల ధరలు ప్రియం కానున్నాయి. ఇక బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెగనున్నాయి. కార్లు, మోటర్ సైకిళ్ల ధరలు కూడా పెరగడం ఖాయమైంది.

మోడీ ఏ వస్తువులు తగ్గించనేలేదు. స్వల్పంగా ధరలు తగ్గే జాబితాలో జీడిపప్పు, సీసపుగుళ్లు మాత్రం కనిపిస్తూ ఉన్నాయి. ఇంతకు మించి చెప్పుకోదగిన వస్తువలేవీ ఈ జాబితాలో లేవు. ఇదీ మోడీ , జైట్లీల బడ్జెట్‌ల ఫలితం.

## జీతాల పెంపు సరే

# రాజ్యాంగ రక్షణేది?

**రాష్ట్రపతులకు, గవర్నర్లకు జీతాలు పెంచే అధికారం ప్రభుత్వాలకు ఉన్నా... అందుకోసం నిధులను మాత్రం ప్రజల పన్నుల నుంచి వసూలు చేసినవే అని గుర్తెరిగి,వారికి జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**



ద్రవ్యోల్బణ ప్రభావంతో ధరలు పెరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే వేతనసంఘం కేంద్ర ఉద్యోగుల జీతభత్యాలను పెంపు చేస్తూ సిఫార్సులు చేస్తుంది. అయితే ఈ వర్తింపులు రాజ్యాంగ రక్షకులైన రాష్ట్రపతులకు, గవర్నర్లకు అమలు చేసే వీలు లేనందున వారి జీతాల పెంపునకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు రాష్ట్రపతి నెలకు రూ. 1.50 లక్షలు, ఉపరాష్ట్రపతి 1.25, రాష్ట్ర గవర్నర్ల రూ. 1.10 లక్షలు జీతాలు పొందుతున్నారు. ఇకపై జీతాలు పెంచాలన్న ఏకగ్రీవ నిర్ణయంతో రాష్ట్రపతికి రూ. 5లక్షలు, ఉపరాష్ట్రపతికి రూ.4 లక్షలు,గవర్నర్ల జీతాలను కూడా రూ.3.5 లక్షలకు పెంచారు. 2006 జనవరి1 నుంచి వారి జీతాలను పెంచలేదు. 2016 జనవరి1 ప్రకటించిన ఏడవ వేతన సంఘం సిఫార్సులతో సీనియర్ ఐఏఎస్ కేబినెట్ సెక్రటరీకి జీతం నెలకు రూ.2.50 లక్షల వరకు పెరిగింది. కేంద్రపాలిత ప్రాంతాల్లోని సెక్రటరీలకు రూ. 2.25 లక్షలకు చేరింది. సీనియర్ ఐఏఎస్‌లు, ప్రధాన కార్యదర్శులు, దేశ రక్షణ రంగంలోని త్రివిధ దళాలైన సైనిక, వాయు, నౌకాదళాలకు జీతాలు భారీగా ఉన్నప్పటికీ దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతికి ఆయా విభాగాధిపతుల కంటే తక్కువ జీతాలు ఉండటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతులు జీతాల పెంపును చేపట్టింది.

దేశాన్ని పీడిస్తున్న సమస్య ఏమంటే రాజకీయ అక్టోపస్ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించడంతో రాజ్యాంగ అధిపతులైన రాష్ట్రపతి, గవర్నర్లపై అధిక భారం పడిన మాట వాస్తవం. ఇలాంటి విపత్కర సమయాల్లో వారంతా జాగరూకతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే వారుకూడా ఏమీ చేయలేని స్థితిలో ఉండటం సామాన్య ప్రజలను కలవర పెడుతోంది. రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గిన ఎన్నికల కమిషన్, 21 మంది ఆప్ ఎమ్మెల్యేలు లాభదాయక పదవులు కలిగి ఉన్నారన్న అభియోగంతో ఏకపక్ష నిర్ణయంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జోతి పదవీ విరమణకు ఒక్కరోజు ముందు వారిపై అనర్హత వేటు వేసి రాష్ట్రపతికి పంపగా ఆయన ఆమోద ముద్రవేశారు. ఇవే నియమాలు కాంగ్రెస్, బీజేపీలకు మాత్రం వర్తింప చేయకపోవడంతో పెద్ద ఎత్తున నిరసన వెల్లువెత్తుతోంది. జాతీయ, స్థానిక పార్టీలన్నీ తమ అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు పార్లమెంటరీ కార్యదర్శి పదవిని, లేదా ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ గిరీని కట్టబెడుతుంటాయి. 1999లో అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ హయాంలో పార్లమెంటరీ కార్యదతంతర్శులుగా 19 మంది ఎమ్మెల్యేలను నియమించారు. చత్తీస్‌ఘడ్‌లోని రమణ్‌సింగ్ ప్రభుత్వంలో 11 మంది పార్లమెంటరీ కార్యదర్శులు ఉండగా హైకోర్టు ఆదేశాల మేరకు వారిని తొలగించారు. రాజస్థాన్‌లో ఎమ్మెల్యేలకు పార్లమెంటరీ కార్యదర్శి పదవిని కట్టబెట్టడం ఒక రాజకీయ సంప్రదాయంగా కొనసాగుతోంది. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ అధికారంలో ఉండగా ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వచ్చాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి ప్రేమఖండూ మొత్తం 31 మందిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించారు. అంటే ఇప్పటివరకు అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘర్, షీలాదీక్షిత్ హయాంలోని ఢిల్లీలోని ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా కొనసాగవచ్చుకాని, ఆప్‌కు మాత్రమే ఆ వెలుసు బాటు లేకపోవడం, దానిని రాష్ట్ర పతి అంగీకరించడం వివాదాస్పదమైంది. ఆప్ ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని అత్యున్నత న్యాయంస్థానం తప్పుబడితే రాష్ట్రపతికి అవమానమే. అలాగే గోవా, మణిపాల్‌ల్లో బీజేపీకి మెజార్టీ రాకపోయినప్పటికీ అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంకూడా రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇవ్వడమే .. ఈ పరిస్థితిని అప్పటి రాష్ట్రపతి సరిదిద్దలేకపోయారు. రాష్ట్ర గవర్నర్ల పనితీరుకూడా ఆక్షేపణీయంగానే ఉంటోంది. ఉదాహరణకు తెలుగురాష్ట్రాల్లో పార్టీ ఫిరాయించిన వారికి పదవులు కట్టబెట్టడం రాజ్యాంగానికి తూట్లు పొడవడమే అని చెప్పక తప్పదు.రాష్ట్రపతులకు, గవర్నర్లకు జీతాలు పెంచే అధికారం ఏ ప్రభుత్వానికి ఉన్నా... వారి జీతభత్యాలు, అలవెన్స్‌లు, సౌకర్యాల డబ్బులు మాత్రం పన్నుల నుంచి వసూలు చేసినవే .. వారికి జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– ఖాన్

## బడ్జెట్లు- ప్రత్యేకతలు




1951- ప్రవేశ పెట్టింది. : జాన్ మథాయ్
పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన భారత తొలి బడ్జెట్ ఇది. ప్రత్యేకత : ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న కీలక నిర్ణయం ఈ బడ్జెట్‌లోదే.

1968- ప్రవేశ పెట్టింది. : మొరార్జీ దేశాయ్ దీనిని ప్రజాకోణంలో రూపొందించారు.
ప్రత్యేకత : వస్తు ఉత్పత్తులపై ఎక్సైజ్ విభాగం మదింపు విధానానికి స్వస్తి పలికి, స్వీయ మదింపు విధానానికి రూపకల్పన.

1973- ప్రవేశ పెట్టింది : వైబీ చవాన్ రూ.550 కోట్ల భారీ లోటు బడ్జెట్ ఇది. దీన్ని బ్లాక్ బడ్జెట్‌గా చెబుతుంటారు.
ప్రత్యేకత : బొగ్గు గనులు, బీమా సంస్థలను జాతీయం చేసేందుకు రూ.56 కోట్ల కేటాయింపు.

1986- ప్రవేశపెట్టింది. : విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ కొన్ని వరాలు, కొన్ని భారాల సమ్మేళనమిది. 'క్యారెట్ అండ్ స్టిక్' బడ్జెట్‌గా దీనికి పేరు.
ప్రత్యేకత : మోడ్ వ్యాట్ అమలు. పన్ను ఎగవేతదారులపై కఠినచర్యలు తీసుకునేలా ఈడీకి అధికారాల పెంపు.

1987 – ప్రవేశపెట్టింది : రాజీవ్‌గాంధీ దీనికి గాంధీ బడ్జెట్‌గా పేరు.
ప్రత్యేకత : పన్ను ఎగవేసే అధికాదాయ సంస్థలకు కళ్లెం వేస్తూ కనీస కార్పొరేట్ పన్ను విధింపు. దీంతో ప్రభుత్వాదాయం భారీగా పెరిగింది.

1991- ప్రవేశ పెట్టింది : మన్మోహన్ సింగ్
దేశ ఆర్థిక రంగం సంస్కరణలకు నాంది పలికిన బడ్జెట్ ఇది.
ప్రత్యేకత : ఎగుమతి-దిగుమతి విధానంలో సమూల మార్పులు, కస్టమ్స్ సుంకం తగ్గింపు.

1997- ప్రవేశ పెట్టింది : చిదంబరం'కలల బడ్జెట్'గా ఇది ప్రసిద్ధి.
ప్రత్యేకత : నల్లధనాన్ని వెలికితీసేందుకు ఆస్తుల స్వీయ ప్రకటన పథకాన్ని ఈ బడ్జెట్‌లోనే తెచ్చారు. ఐటీ రేట్లు తగ్గించడంతో పన్ను చెల్లించేవారి సంఖ్య, ఆదాయం పెరిగాయి.

- 2000 సంవత్సరం వరకు బడ్జెట్లు సాయంత్రం 5 గంటలకు ప్రవేశ పెట్టేవారు. 2001 నుంచి దాన్ని ఉదయం 11 గంటలకు మార్చారు.
- ఇప్పటివరకు బడ్జెట్లు ప్రవేశ పెట్టిన 25 మంది ఆర్థిక మంత్రుల్లో 11 మంది న్యాయ విద్య అభ్యసించినవారు.
- 1991లో మన్మోహన్‌సింగ్ ప్రవేశపెట్టిన బడ్జెట్... ప్రతుల పరంగా అతి పెద్దది. ఆ బడ్జెట్లో 18,520 పదాలున్నాయి. అతి తక్కువ పదాలతో కూర్చిన బడ్జెట్ 1952 నాటిది. కేవలం 4,454 పదాలతో బడ్జెట్ తయారు చేశారు. అప్పటి ఆర్థిక మంత్రి సీడీ దేశముఖ్.

## బర్త్‌డే బడ్జెట్



అత్యధికంగా పది బడ్జెట్లను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్. రెండు పర్యాయాలు... 1964,1968 ల్లో తన పుట్టినరోజైన ఫిబ్రవరి 29న బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఇలాంటి ప్రత్యేకత మరే ఆర్థిక మంత్రికీ లేదు.

- 1947 నుంచి ఇప్పటివరకు ప్రవేశపెట్టిన బడ్జెట్లు 87.
- దేశానికి ఆర్థిక మంత్రులుగా పనిచేసి.. తరువాత ప్రధాన మంత్రులైన వారు నలుగురు.. మన్మోహన్ సింగ్, వీపీ సింగ్, మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్
- ఇప్పటివరకు బడ్జెట్ ప్రవేశపెట్టిన 25 మంది ఆర్థిక మంత్రుల్లో ఆర్థిక శాస్త్రం కానీ, వాణిజ్యం శాస్త్రంలో కానీ డిగ్రీలున్న వారు 8 మందే.
- మన దేశ బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఏకైక మహిళా ఆర్థికమంత్రి ఇందిరాగాంధీ
- పన్ను లేని దేశాలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్, బహ్రేయిన్, ఖతార్, సౌదీ అరేబియా, కువైట్, బెర్ముడా, కేమ్యాన్ దీవులు, బహమాస్, బ్రూనై.
- ఆర్థిక మంత్రులుగా పనిచేసి తరువాత కాలంలో రాష్ట్రపతి పదవి చేపట్టినవారు ఇద్దరు ఆర్.వెంకటరామన్, ప్రణబ్ ముఖర్జీ
- స్వాతంత్ర్యానంతరం 1947 నవంబరు 26న ఆర్థికమంత్రి ఆర్.కె.షణ్ముగం చెట్టి తొలిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టారు.
- భారత్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ 1860 ఏప్రిల్ 7న తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టింది.

### మీనాక్షి ఆలయంలో

# అగ్ని ప్రమాదం



**మధురై :** మధుర మీనాక్షి ఆలయంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు 30 షాపులు దగ్ధమయ్యాయి. ఆ సమయానికి ఆలయం మూసి ఉండడంతో ఎటువంటి ప్రాణహాని జరగలేదు. భద్రతాలేమి కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.రాత్రి 10.30 సమయంలో దుకాణదారులు షాపులను మూసి వేసి ఇంటికి వెళ్లిన తర్వాత కొద్దిసేపటికే మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. ఒక షాపులో మంటలు చెలరేగి అక్కడ నుంచి మిగతా షాపులకు మంటలు వ్యాపించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

మధురై జిల్లా కలెక్టర్ వీరరాఘవ రావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందు జాగ్రత్తగా ఆలయ సమీపంలో విద్యుత్ ను తాత్కాలికంగానిలిపివేశారు. అగ్నిమాపక దళాలు తీసుకువచ్చిన వాహనంలో నీరు అయిపోవడంతో చుట్టుపక్కల వారు బిందెలతో, కుండలతో నీళ్లు చల్లి మంటలను ఆర్పివేశారు.

# వేతన జీవులకు నిరాశే...!

- ఆదాయపు పన్ను మినహాయింపులో లేని మార్పు
- వైద్య,రవాణా ఖర్చులపైనే రూ.40 వేల పన్ను రాయితీ

**న్యూఢిల్లీ :** కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు నిరాశే ఎదురయ్యింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు లేదా ఆదాయపు పన్ను స్లాబ్‌లో ఎటువంటి మార్పును ప్రతిపాదించలేదు. అయితే వైద్య, ప్రయాణ ఖర్చులకు మాత్రమే రూ.40 వేల వరకు పన్ను రాయితీ (స్టాండర్డ్ డిడక్షన్)ని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రతిపాదించారు. 2006-07 సంవత్సరం నుంచి స్టాండర్డ్ డిడక్షన్ నిలిపివేయబడింది. ఇదిలాఉండగా నిపుణులు మాట్లాడుతూ వేతన జీవులకు ఇది అత్యంత నామమాత్రపు ప్రయోజనమని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి మాట్లాడుతూ గత మూడేళ్లుగా వ్యక్తిగత ఆదాయపు పన్ను రేటులో అనేక మార్పులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అయితే భవిష్యత్తులో మార్పు చేసే ప్రతిపాదన ఏదీ లేదన్నారు. ఇది వేతన జీవులకంటే వ్యక్తి వ్యాపారం చేస్తున్న వారికి మంచి ఆదాయం ఉంటుందని సమాజంలో ఒక అభిప్రాయం ఉందని జైట్లీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అయితే వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లలో ప్రధాన భాగం వేతన జీవుల నుంచి వస్తుందని ఆదాయపు పన్ను వివరాలు విశ్లేషిస్తున్నాయన్నారు. 2016-17 సంవత్సర అంచనా ప్రకారం, 1.89 కోట్ల మంది వేతన జీవులు తమ ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేశారని జైట్లీ పేర్కొన్నారు. ఈ చెల్లింపులు రూ.1.44 లక్షల కోట్లుగా ఉంది. వ్యక్తిగత వేతన పన్ను చెల్లింపుదారు లేదా సగటు పన్ను చెల్లింపు రూ.76,306గా ఉన్నట్లు వివరించారు. ఇందుకు భిన్నంగా అదే సంవత్సరానికి రిటర్నులు దాఖలు చేసిన వ్యక్తిగత వ్యాపార ఆదాయపు పన్ను చెల్లింపుదారులు 1.88 కోట్లు చెల్లించారు. రూ.48 వేల కోట్లు మొత్తం పన్ను చెల్లింపు వ్యక్తిగత వ్యాపారదారుడు ఆదాయపు పన్ను చెల్లింపు లేదా రూ.25.753 సగటు పన్ను చెల్లింపునకు వర్తిస్తుంది. ఆదాయపు పన్ను పరిధిలోకి కొత్తగా 5 లక్షల మంది చేరినట్టు చెప్పారు. అదనంగా రూ.90 వేల కోట్ల ఆదాయ పన్ను వసూలైనట్టు తెలిపారు. వైద్య, ప్రయాణ ఖర్చులపై పన్ను రాయితీ నిర్ణయంతో 2.5 కోట్ల వేతన ఉద్యోగులకు,పెన్షనర్లకులబ్ధిచేకూరనుందని పేర్కొన్నారు.

# మార్చి 1 నుంచి థియేటర్ల మూసివేత?

- దక్షిణ భారత చలనచిత్ర మండలి హెచ్చరిక
- డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల దోపిడీ నియంత్రించాలని డిమాండ్

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల గురించి చర్చించేందుకు తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు పత్రికా ప్రకటనలో విడుదల చేశారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వసూలు చేస్తున్న ఛార్జీలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. "మనం తీసే సినిమా ప్రతిఫలం మనం అందుకోకుండా డిజిటల్ ప్రొవైడర్స్ అన్యాయంగా దోచుకుంటున్నారని" అందరూ అభిప్రాయపడ్డారు. ఈస్ట్ ఇండియా కంపెనీలా తయారై అధికంగా డబ్బు గుంజుతున్నారని అందరూ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్‌ని రాకుండా కొందరు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు సిండికేట్ అయి ఆపేస్తున్నారని సభ్యులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్‌తో ఒక వారంలోగా సమావేశం ఏర్పాటు చేసి ధరల తగ్గింపు, ఇతరత్ర విషయాలపై చర్చించాలని సమావేశంలో నిర్ణయించారు. వారం రోజుల్లోగా ఈ సమస్యకు పరిష్కారం లభించకపోతే మార్చి 1 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాలలోని థియేటర్లను మూసివేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు పి. కిరణ్, సెక్రటరీలు ఎమ్ రామదాసు, కె శివప్రసాదరావు, తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు కె.మురళీ మోహన్, సెక్రటరీ సునీల్ నారంగ్, దక్షిణాది ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు ఎల్. సురేష్, జాయింట్ సెక్రటరీ శ్రీ రవి కొట్టరాకర, తమిళ సినిమా నిర్మాతల సంఘం అధ్యక్షుడు విశాల్ కృష్ణ, సెక్రటరీ కతీర్ సేన్, కర్ణాటక ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ఎన్.ఎమ్ సురేష్, కేరళ ఫిలిఛాంబర్ అధ్యక్షులు కె. విజయ్ కుమార్, కేరళ ఫిలిం డిస్ట్రిబూషన్ సంఘం అధ్యక్షులు సియ్యాద్ కొక్కెర కేరళ ఫిలిం నిర్మాతల సంఘం అధ్యక్షులు జి. సురేష్ కుమార్, నిర్మాతలు పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు.



# హీరోల వారసులతో క్రికెట్ టీములు




వారసత్వం రాజకీయాల్లో కంటే సినీరంగంలోనే ఎక్కువగా ఉంది. ఎంతగా అంటే క్రికెట్ టీములు పెట్టేంతగా ఎదిగిపోయారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**మెగా హీరో చిరంజీవి**

అందరి హీరోల కంటే అతి ఎక్కువ సభ్యులున్నది వీరి కుటుంబంలోనే చిరంజీవి (కెప్టన్) పవన్‌కల్యాణ్ (వైస్‌కెప్టన్) నాగబాబు, రామ్‌చరణ్ తేజ్, అల్లు అర్జున్, అల్లు శిరిష్, వరుణ్ తేజ్, సాయి ధర్మతేజ్, నిహారిక, కల్యాణ్ దేవ్ (చిరంజీవి చిన్న అల్లుడు) వైష్టవి తేజ్ (త్వరలో హీరోగా పరిచయం) ఉన్నారు.

**నందమూరి టీమ్**

నందమూరి తారక రామారావు (వ్యవస్థాపకుడు, కెప్టన్)నందమూరి హరికృష్ణ, నందమూరిబాలకృష్ణ, (వైస్‌కెప్టన్) జూనియర్ ఎన్టీఆర్, తారకరత్న, కల్యాణ చక్రవర్తి, చైతన్య కృష్ణ, కల్యాణరామ్, మాస్టర్‌రామారావు (జానికి రామ్ కుమారుడు) నారా రోహిత్,మోక్షజ్ఞ( బాలకృష్ణ కుమారుడు) ఉన్నారు.

**అక్కినేని టీమ్**

అక్కినేని నాగేశ్వరరావు(కెప్టన్) అక్కినేని నాగార్జున (వైస్‌కెప్టెన్), నాగ చైతన్య, సుమంత్‌యార్లగడ్డ, సుశాంత్, అక్కినేని అఖిల్ ఉన్నారు.

**సూపర్‌స్టార్‌కృష్ణ టీమ్**

కృష్ణ (కెప్టెన్),రమేష్‌బాబు, మహేష్‌బాబు (వైస్‌కెప్టన్), సుధీర్ బాబు, నవీన్,మంజుల ఉన్నారు. అయితే అక్కినేని, కృష్ణ టీమ్‌లో పూర్తి స్థాయిలో క్రికెట్ టీము ఏర్పాటుకు మరి కొంతమంది కావాల్సి ఉంది.



# విజయవాడ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** నగరంలో భారీ వినోద కేంద్రం ఏర్పాటుకు పర్యాటక శాఖ కసరత్తు చేస్తోంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విజయవాడలో ఆధునిక వసతులతో కూడిన ఫ్యామిలీ ఎంటర్ టైన్‌మెంట్ సెంటర్(ఎఫ్‌ఈసీ) ఏర్పాటు చేయాలని పర్యాటక శాఖ భావిస్తోంది. ఈ మేరకు తమ అభిప్రాయాన్ని మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లింది. సచివాలయంలోని ఆర్థిక శాఖ చాంబర్ కాన్ఫరెన్స్ హాలులో పట్టణాభివృద్ధి విధానాలు, సంస్కరణలపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. అదే సమయంలో పర్యాటక శాఖ అభివృద్ధిపై సమీక్ష కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు విజయవాడ సహా విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు గురించి వివరించారు. త్వరలోనే ఈ సెంటర్ల ఏర్పాటు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

**ఏమీ ఉంటాయంటే...**

పర్యాటక శాఖ ప్రతిపాదించిన ఫ్యామిలీ ఎంటర్ టైన్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌ఈసీ)లో కుటుంబమంతా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. ఎనిమిది వెండితెరలతో కూడిన మల్టీప్లెక్స్ థియేటర్ (ఐమాక్స్), రెండు వేల సీట్ల సామర్థ్యం గల కాన్ఫరెన్స్ హాలు నిర్మిస్తారు. మీటింగ్, ఇన్‌సెంటివ్స్, కన్వెన్షన్స్, ఈవెంట్స్ (ఎంఐసీఈ) పేరుతో ఆధునిక వసతులతో ప్రత్యేక నిర్మాణాలు చేపడతారు. వీటితో పాటు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వాణిజ్య సముదాయం ఉంటుంది. త్రీస్టార్ హోటల్ నిర్మింస్తారు. ఇవన్నీ ఏర్పాటుకు రూ.50 కోట్ల పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం ఉందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com